ఈ ఏడాది నవంబర్‌లో గగన్ యాన్ ప్రయోగం...

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

ఇస్రో ఈ ఏడాది నవంబర్‌లో గగన్ యాన్ మొదటి ప్రయోగం జరుపుతుందని ఇస్రో చైర్మన్ సోమనాద్ తెలియజేసారు. గురువారం షార్ లోని స్పేస్ సెంటర్ స్కూల్ గ్రౌండ్స్ లో జరిగిన 78 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ఇస్రో చైర్మన్ సోమనాద్ పాల్గొన్నారు. ముందుగా ఇస్రో చైర్మన్ సోమనాథ్ చేతుల మీదుగా జాతీయజెండాను ఆవిష్కరించారు. అనంతరం సిఐఎస్ఎఫ్ బలగాలు అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. గత ఏడాది చంద్రుని పై ఇస్రో అడుగుపెట్టడానికి కారకులైన ప్రతి ఉద్యోగికి సోమనాద్ సెల్యూట్ చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన దేశ భక్తి గీతాలకు చేసిన నత్య ప్రదర్శనలు అందరి దష్టిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పాల్గొన్నారు.

డిప్యూటీ తహశీల్దార్ డి.భాస్కర్

టిటిడి ఉద్యోగులకు పురస్కారాలు

వేదికల్లో టిటిడి ఈవో శ్యామలరావు

స్వాతంత్య్రం.. మా స్వాతంత్య్రం..!

వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు

ప్రజాశక్తి - యంత్రాంగం

'స్వాతంత్య్రం.. మా స్వాతంత్య్రం.. అంటూ వాడవాడలా జాతీయ జెండాలు రెపరెపలాడాయి.. 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, సంస్థల్లో, స్వచ్ఛంద సంస్థల్లో, యూనివర్సిటీల్లో, ఆస్పత్రుల్లో ఘనంగా నిర్వహించారు. తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కొన్నిచోట్ల స్వాతంత్య్ర దినోత్సవం రోజున కార్మికులకు సెలవు ప్రకటించకపోవడం వివాదానికి దారితీసింది. తిరుపతి పరేడ్‌లో నిర్వహించిన శకటాల్లో కార్పొరేషన్ ప్రథమ బహుమతి దక్కించుకుంది.

నగర పాలక శకటానికి ప్రథమ బహుమతి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి పోలీసు పరేడ్ మైదానంలో ప్రదర్శించిన నగర పాలక సంస్థ శకటానికి మొదటి బహుమతి లభించింది. రాష్ట్రమంత్రి ఆనం రాంనారాయణ, కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా కమిషనర్ ఎన్.మౌర్య బహుమతిని అందుకున్నారు. ద్వితీయ స్థానం వ్యవసాయ శాఖ శకటానికి, తృతీయ స్థానం పరిశ్రమల శాఖకు బహుమతులను ప్రదానం చేశారు. 27వ డివిజన్ పరిధిలోని వార్డు సచివాలయంలో నగర మేయర్ డాక్టర్ శిరీష స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గోపాల్, పల్లవి, వాసు, నాయనా ఉషారాణి పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలోనే నిజమైన స్వేచ్ఛ : ఆరణి

సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌లు తిరుపతి నగరాభివృద్ధికి కట్టుబడి ఉన్నారని, కూటమి ప్రభుత్వంలోనే నిజమైన స్వేచ్ఛ ఉందని ఎంఎల్‌ఎ ఆరణి శ్రీనివాసులు అన్నారు. దేశంలోని ప్రముఖ నగరాలతో పోటీపడేలా తిరుపతి నగరాన్ని తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే నగరంలో జరిగిన పలు స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు. టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, ఊక విజయ్ కుమార్, శ్రీధర్ వర్మ, బిజి కష్ణ యాదవ్ ఆర్కాట్ కష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

వేమన విజ్ఞాన కేంద్రంలో...

వేమనవిజ్ఞానకేంద్రంలో 78వ స్వాతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయపతాకాన్ని గోవిందధామం వ్యవస్థాపకులు టెంకాయల దామోదరం ఎగురవేశారు. ఈ సందర్భంగా దామోదరం మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగా సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞానకేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున, రోటరీ రీజనల్ గవర్నర్ మాగం హేమచంద్ర, జె వి వి జిల్లాకార్యదర్శి రెడ్డెప్ప తహసున్నిసా పాల్గొన్నారు.

ఆషా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో..

రేణిగుంటలో... ఆషా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు జూలియన్‌రాజు రేణిగుంట వెదళ్లచెరువు యానాది కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జెండా పండుగ జరుపుకున్నారు. మాజీ సర్పంచి చంద్రారెడ్డి, విద్యాకమిటీ వైస్‌ఛైర్మన్ రోజా పాల్గొన్నారు. రేణిగుంట జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి జబ్బార్ ఆధ్వర్యంలో నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్ధన్, హెచ్‌ఎం ప్రసాద్, ఒ.వెంకటరమణ పాల్గొన్నారు. బాలోత్సవం ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కరకంబాడి అమరరాజా విద్యాలయంలో అమర ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గౌరినేని రమాదేవి పాల్గొన్నారు. నేటి విద్యార్థులే రేపటి అభివృద్ధికి కారకులన్నారురు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గ్లోరీ దేవప్రియ పాల్గొన్నారు. తారకరామనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు జమాతే ఇస్లామీ హింద్ తరపున అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అమీర్‌బాష, వెంకటేష్, మోదీన్‌బాష పాల్గొన్నారు.

పాపానాయుడుపేటలో 100 మీటర్ల జెండా

ఏర్పేడు మండలం పాపానాయుడుపేట జడ్‌పి హౌస్కూల్లో స్కూల్ ఛైర్మన్ వనజ ఆధ్వర్యంలో జెండా వందనం చేశారు. వంద మీటర్ల జాతీయ జెండాను ర్యాలీగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి నిర్వహించారు. గుడిమల్లం ఆలయ ఛైర్మన్ బత్తల గిరినాయుడు మాట్లాడుతూ ప్రార్థన చేసుకునేందుకు వీలుగా షెల్టర్‌ను తన వంతు సాయంగా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో హెచ్‌ఎం సునీత, ఎంపిటిసి మునిరాజ పాల్గొన్నారు.

స్వాతంత్య్ర సమరయోధుల స్థూపం వద్ద

సూళ్లూరుపేటలో.. బిసి బాలికల హాస్టల్ ఆవరణలో స్వాతంత్య్ర సమరయోధుల స్థూపం వద్ద మున్సిపల్ కమిషనర్ చెల్లు గంగా ప్రసాద్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. అప్పట్లో స్వాతంత్య్రం కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లి వచ్చిన వారు 12 మంది ఉన్నారని గుర్తు చేశారు. వీరి పోరాటానికి గుర్తుగా అప్పటి కేంద్ర ప్రభుత్వం వారి పేర్లతో ఈ స్థూపాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పరుచూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విశ్వ విద్యాలయాల్లో...

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని తారక రామా స్టేడియంలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య సి హెచ్.అప్పారావు హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78 వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న భారతదేశం ఎన్నో సమస్యల్ని అధిగమిస్తూ, ప్రపంచ లీడర్ గా ఎదిగే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు.

శ్రీ వేంకటేశ్వర పశువైద్యశివిద్యాలయంలో వైయస్సార్ పరిపాలన భవనం ఎదురుగా ఇన్చార్జి విసి ఆచార్య జేవి రమణ జండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ రవి పాల్గొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఇన్చార్జి విసి ఆచార్య వెన్నం ఉమ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుల్లో చక్కగా, శ్రద్ధగా, కషి పట్టుదలతో చదివి ఉన్నతరంగాల్లో ఉద్యోగాలను సాధించి స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ రజిని పాల్గొన్నారు.

జాతీయ సంస్కత విశ్వవిద్యాలయంలో పరిపాలన భవనం ఎదుట ఉప కులపతి ఆచార్య జి ఎస్ ఆర్ కష్ణమూర్తి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య రమశ్రీ పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వర వేదిక్ విశ్వవిద్యాలయంలో విసి ఆచార్య రాణి సదాశివమూర్తి జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో అసోసియేట్ డీన్ ఆచార్య ఎంవి రమణ ఆధ్వర్యంలో వందన సమర్పణ చేశారు.

అంబేద్కర్ గ్లోబల్ న్యాయ కళాశాలలో కళాశాల చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. టి పద్మావతి మహిళా పిజి, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి. నారాయణమ్మ పర్యవేక్షణలో ఆధ్వర్యంలో జాతీయ జెండాకు వందన సమర్పణం చేశారు. పద్మావతి మహిళా జూనియర్ కళాకాశాలలో ప్రిన్సిపల్ ఆచార్య భువనేశ్వరి దేవి ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు జాతీయ జెండాకు వందన సమర్పణ చేశారు.

ఇంకానా పేదల ఆకలి కేకలు : సిపిఎం

స్వాతంత్య్రం వచ్చి 78 ఏళ్లు అవుతున్నా పేదల ఆకలి కేకలు వినిపిస్తూనే ఉన్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అన్నారు. యశోదానగర్‌లోని సిపిఎం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్య్రం తరువాత దేశం చాలా మారిన మాట వాస్తవమని, అయితే ఆర్థిక సంస్కరణలతో సమతుల్యత లేదన్నారు. ఉపాధి లేక నిరుద్యోగం నానాటికి పెరిగిపోతుందన్నారు. ఇటీవల జరిగిన ఒలంపిక్స్ లో మనం 71 వ స్థానంలో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం, జయచంద్ర, వేణుగోపాల్, లక్ష్మీ, కె ఆర్ ఎస్, గంగులప్ప, బుజ్జి పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్‌లో.. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం కన్నా టాస్క్ ఫోర్సు పనితీరు మెరుగుపడిందని తెలిపారు. ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి, సీఐ శ్రీనివాసులు నిర్వహించారు.

భక్తులకు మధురానుభూతి కల్పించడమే లక్ష్యం : టిటిడి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

భారతదేశానికి స్వాతంత్య్రం తీసుకొచ్చేందుకు జాతీయ నాయకులు అకుంఠిత దీక్షతో ఎన్నో త్యాగాలు చేశారని, అలాంటి వారిని టిటిడి ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకుని భక్తులకు మెరుగైన సేవలు అందించి, తిరుమల యాత్ర భక్తుల మనసులో మధురానుభూతిని మిగిల్చే విధంగా విధులు నిర్వహించాలని అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి అన్నారు. తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మన సనాతన హిందూ ధర్మం, పురాణాలు, వేదాలు మనకు నిస్వార్థ సేవ, త్యాగం సత్యాన్ని బోధించాయన్నారు. ఆ మార్గంలోనే మన స్వాతంత్య్ర సమరయోధులు స్వాతంత్య్రం సాధించారన్నారు. ఎస్ఈ2 సత్యనారాయణ, డిప్యూటీ ఈవోలు భాస్కర్, వెంకటయ్య, ఆశా జ్యోతి, విజివోలు సురేంద్ర, ఎన్‌టివి రామకష్ణ పాల్గొన్నారు.

ఎస్‌పిడిసిఎల్ ఆధ్వర్యంలో..

తిరుపతి సిటి : ఎపిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సిఎండి కె.సంతోషరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ పరిధిలో 11.93 లక్షల మంది రైతులకు పగటి పూట 9 గంటల నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు వీలుగా ఆంధ్రప్రదేశ్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకాన్ని అమలు చేయడానికి ఉద్యోగులు, సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. దేశ వ్యాప్తంగా సోలార్ విద్యుత్తును ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల్లో భాగంగా సంస్థ పరిధిలో పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ఇప్పటికే 7655 మంది వినియోగదారులు దరఖాస్తు చేసుకోగా, వాటిలో 7458 సర్వీసులకు అనుమతి లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిజిఎంలు రమణాదేవి, వరకుమార్; జానకిరామ్ పాల్గొన్నారు.

టిటిడి ఆధ్వర్యంలో...,..తిరుపతి సిటి : టిటిడి పరిపాలన భవనం వెనుకవైపున ఉన్న పెరడ్‌మైదానంలో ఈవో శ్యామలరావు జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులకు మెరుగైన సేవలందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన 36 మంది అధికారులకు, 251 మంది ఉద్యోగులకు శ్రీవారి వెండి డాలర్, ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన టిటిడి జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎన్‌సిసి విద్యార్థులు అశ్వాలతో ప్రదర్శించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

రుయా స్విమ్స్ ఆసుపత్రుల్లో...

తిరుపతి సిటి : శ్రీవెంకటేశ్వర రామ నారాయణ రుయా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (ఎస్‌విఆర్‌ఆర్‌జిజిహెచ్)లో సూపరింటెండెంట్ డాక్టరు రవిప్రభు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌ఎంవో డాక్టరు హరికృష్ణ, నర్సింగ్ సూపరింటెండెంట్ అరుణమ్మ పాల్గొన్నారు. స్విమ్స్ పెరడ్‌మైదానంలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలకు ఆ హాస్పిటల్ డైరెక్టరు డాక్టరు ఆర్‌వి.కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా వందనం చేశారు. డాక్టరు రామ్, డాక్టర్ అపర్ణబిట్ల, డాక్టరు శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

ఆర్‌టిసిలో...తిరుపతి సిటి : ఏపిఎస్‌ఆర్‌టిసి జిల్లా ప్రజారవాణాధికారి కార్యాలయం వద్ద జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ప్రజారవాణాధికారి టి.చెంగల్‌రెడ్డి జెండా ఎగురవేసి, వందన సమర్పణ చేశారు. ఆర్‌టిసి అభివృద్ధికి, ప్రయాణీకులకు మెరుగైన సేవలందించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటిఎం బాస్కర్‌రెడ్డి, డిఎం బాలాజీ పాల్గొన్నారు.



రిసెప్షన్ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్



పొగాదుల రామ్మూర్తి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

తిరుపతిలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

అగ్రికల్చర్ అధికారి ఎం.భాస్కరయ్య

పాపానాయుడుపేటలో...

టిటిడి డిఎం విభాగానికి చెందిన నాగపట్ల దివ్య

త్వరలో పరువు నష్టం దావా వేస్తాం: పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో తమపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారిపై త్వరలోనే పరువు నష్టం దావా వేస్తానని పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండిపడ్డారు. ఇప్పటికే వారికి నోటీసులు పంపామన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం పురస్కరించుకుని తిరుపతిలో జెండా ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ తమపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై త్వరలో కోర్టు ద్వారా పరువు నష్టం దావా వేస్తామని చెప్పారు. తనకు కోర్టు నుండి ఇంకా ఎటువంటి నోటీసులు అందలేదని, అందితే కచ్చితంగా న్యాయపరంగా సమాధానం అందిస్తామని పెద్దిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు ఏ స్థాయిలో ఉన్నాయో అందరికీ తెలుసని తెలిపారు. రెండు నెలల్లో ఆరోగ్య శ్రీ పథకానికి రూ.2,500 కోట్లు ప్రభుత్వం బకాయి పడిందని చెప్పారు. త్వరలోనే ఆరోగ్యశ్రీని చంద్రబాబు నిర్వీర్యం చేస్తారన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులను పిపిపి పద్ధతిలోకి తీసుకొస్తామని చెప్పారన్నారు. రానున్న రోజుల్లో పేదలు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ఫీజు చెల్లించి వైద్యసౌకర్యం పొందాల్సి వస్తుందన్నారు.

సిఎంను కలిసిన తిరుమల రాజుయాదవ్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో విజయవాడలోని సిఎం క్యాంప్ కార్యాలయంలో గురువారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, ఐటి మంత్రి నారా లోకేష్‌ను తిరుమల టిడిపి నాయకులు రాజుయాదవ్ కుటుంబసభ్యులతో కలిశారు. రాజుయదవ్ సుదీర్ఘంగా తిరుమలలో టిడిపి నాయకుడుగా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా తిరుమలలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దష్టికి తీసుకెళ్లారు. టిడిపి కేడర్ గత ప్రభుత్వ హయాంలో ఎదుర్కొన్న సమస్యలు వివరించారు. అన్ని సమస్యలు త్వరలో పరిష్కారం చేస్తానని చెప్పారని రాజుయాదవ్ మీడియాకు తెలిపారు.

తిరుపతంటే చాలా చాలా ఇష్టం : హీరోయిన్ హెబ్బాపటేల్

ప్రజాశక్తి - తిరుపతి సిటి కుమారి 24 ఎఫ్ , 24 కిస్సెస్ , ఎక్కడికి పోతావు చిన్నవాడా... సినిమాలతో పాటు ఇతర వెబ్ సిరీస్ లలో నటించిన ప్రముఖ హీరోయిన్ హెబ్బా పటేల్ గురువారం తుడారోడ్డు , వాసన్ ఐకేర్ సమీపంలో బర్కాస్ ఫుడ్ రెస్టారెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. బర్కాస్ హోటల్ అధినేతలు శరత్ కుమార్ , అజయ్ , భరత్ (యూ.ఎస్.ఏ) ల నిర్వహణలో ప్రారంభించిన ఈ హోటల్ ప్రారంభానికి తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు , టిడిపి నేత మబ్బు దేవ నారాయణరెడ్డి తదితరులు హాజరయ్యారు. హెబ్బా పటేల్ మాట్లాడుతూ తిరుపతంటే తనకు చాలా చాలా ఇష్టమన్నారు. శ్రీవారిని దర్శించుకోవడానికి తన ఫ్యామిలీతో వస్తుంటానని తెలిపారు. కానీ నేడు హీరోయిన్ అయ్యాక.. బర్కాస్ ఓపెనింగ్ వచ్చి అభిమానుల తో సెల్ఫీలు దిగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఈ 33 వ బ్రాంచ్ ను తిరుపతి నగర ప్రజలంతా ఆదరించాలని కోరారు. కుటుంబంతో కలిసి వారి ఇళ్లలో కూర్చుని ఆనందంగా తిన్నట్లు , రుచికరమైన వెజ్ , నాన్ వెజ్ ఐటమ్స్ ను తిని ఆస్వాదించాలని హెబ్బా పటేల్ పిలుపునిచ్చారు.

నాగరాణి కుటుంబానికి రూ.5లక్షలివ్వాలి : సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుమలలో వరాహ స్వామి గెస్ట్ హౌస్1 లో పనిచేస్తున్న ఎం. నాగరాణి మహిళా కార్మికురాలు గురువారం డ్యూటీ ముగించుకొని కుటుంబ సభ్యులతో శ్రీవారి దర్శనానికి వెళుతున్న సందర్భంలో గుండెపోటుతో మరణించడం బాధాకరమని, ఆమె కుటుంబానికి టీటీడీ ఐదు లక్షలు నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు నేత టి .సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆమె మతికి సిఐటియు తరఫున ప్రగడమైన సంతాపాన్ని తెలియజేశారు. 15 సంవత్సరాల నుండి ఎఫ్ఎంఎస్ కాంట్రాక్ట్ కార్మికురాలుగా విధులు నిర్వహిస్తూ శ్రీవారికి సేవలు చేస్తుందని తెలిపారు. మహిళా కార్మికురాలు చనిపోతే ఆమె శవాన్ని తరలించడానికి టిటిడి అంబులెన్స్ కూడా ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. శ్రీవారినే నమ్ముకుని పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు టీటీడీ ఇచ్చే బహుమానం ఇదేనా అని ప్రశ్నించారు. టిటిడి యాజమాన్యం మానవతా దక్పథంతో ఆమె కుటుంబాన్ని ఆదుకొని, కుమారుడికి ఉద్యోగం ఇవ్వాలని టి. సుబ్రమణ్యం కోరారు.

లెదర్ పరిశ్రమలో 'వెట్టి'చాకిరీ

ప్రజాశక్తి - వరదయ్యపాళెం భారతదేశ స్వాతంత్య్ర దినోత్సవం రోజు కార్మికులకు సెలవు ఇవ్వడం పరిపాటి. అయితే ఇందుకు భిన్నంగా వరదయ్యపాళెం మండలం కురుంజలంలో భారత్ పేరుతో లెదర్స్ (షూస్) పరిశ్రమలో సెలవు ఇవ్వకుండా పండగరోజూ కార్మికులతో పనిచేయించుకున్నారు. ఈ విషయమై పరిశ్రమ ఇన్‌ఛార్జిని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్ అడగ్గా ప్రత్యేక అనుమతి తీసుకున్నామని, ఈ సెలవును మరో రోజు కార్మికులకు ఇస్తామని వివరణ ఇచ్చారు. అదనపు దినాలు పని చేయించుకున్నపుడు కార్మికులకు ఓటి రూపంలో నగదును పెంచి ఇవ్వాలని, ఉద్యోగులను బెదిరించి పని చేయించుకోవడం ఏంటని దాసరి జనార్ధన్ ప్రశ్నించారు.

అమ్మకానికి డబుల్ డెక్కర్

'వైసిపి' భారం వదిలించుకునేలా తిరుపతి కార్పొరేషన్ తంటాలు
సెకండ్ హ్యాండ్ సగం ధరేనా..

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

గత వైసిపి భారాన్ని వదిలించుకోవాలని తిరుపతి కార్పొరేషన్ యోచన చేస్తోంది. ఎన్నికలకు ముందు అట్టహాసంగా తీసుకొచ్చిన డబుల్ డెక్కర్ బస్సును అమ్మకానికి పెట్టింది.. 'ఎవరికైనా కావాలా' అంటూ టిడిపి కూటమిలో బేరం పెట్టింది.. అప్పట్లో రూ. 2కోట్ల 31 లక్షలతో కొనుగోలు చేసిన డబుల్ డెక్కర్ బస్సును, మరి ఎంతకు అమ్మి వదిలించుకుంటారో వేచి చూడాల్సిందే. ఏదిఏమైనా సెకండ్ హ్యాండ్ కావడంతో సగం ధరే పలికే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

గత వైసిపి ప్రభుత్వం హయాంలో అట్టహాసంగా కొనుగోలు చేసిన డబుల్ డెక్కర్ ఎలక్ట్రికల్ బస్సు కార్పొరేషనుకు పెనుబారంగా మారింది. ఈ బస్సును ఏం చేద్దామని కార్పొరేషన్ అధికారులు ఆలోచనలో పడ్డారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అప్పటి డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి దక్షిణ భారతదేశంలో ఎక్కడ లేని విధంగా డబల్ డెక్కర్ ఎలక్ట్రికల్ బస్సును తిరుపతి నగరానికి తీసుకొచ్చారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుంచి రెండు కోట్ల 31 లక్షలతో ఈ బస్సును కొనుగోలు చేశారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఈ బస్సును తీసుకొచ్చి మాస్టర్ రోడ్లపై నడిపించారు. తిరుపతి నగర వాసులకు ఉపయోగపడుతుందని భావించారు. అయితే నగర ప్రజలు డబుల్ డెక్కర్ ఎక్కేందుకు ఇష్టపడలేదు. దీంతో చాలాకాలం ఖాళీ సీట్లతోనే ఈ బస్సు నగర రహదారులపై తిరిగింది. దీంతో ఈ బస్సును ఆర్టీసీ అధికారులకు అప్పజెప్పాలని గత ఏడాది జరిగిన కౌన్సిల్ సమావేశంలో తీర్మానించారు. రెండు నెలలు తిరుపతి నగరంలో డబుల్ డెక్కర్ బస్సును ఉచితంగా నడిపారు. అయితే ప్రజలు ఈ బస్సులో ఎక్కడానికి ఆసక్తి చూపలేదు. దీంతో ఈ బస్సు ఆర్టీసీకి అప్పజెప్పేందుకు కార్పొరేషన్ అధికారులు చర్చలు జరిపారు. అయితే ఆర్టీసీ అధికారులు ఈ బస్సును తీసుకోవడానికి కార్పొరేషన్ అధికారులు కొన్ని షరతులు పెట్టారు. దీంతో తాము ఈ బస్సు నిర్వహణ చేయలేమని ఆర్టీసీ అధికారులు తేల్చి చెప్పేశారు. పైగా రవాణా శాఖ అనుమతి కూడా లేదన్నది వాస్తవం. సహజంగా పెద్ద పెద్ద నగరాల్లో డబుల్ డెక్కర్ బస్సు ఓపెన్ టాప్ లో ఉండేది. నగరపాలక సంస్థ కొనుగోలు చేసిన డబుల్ డెక్కర్ బస్సు ఓపెన్ టాప్ లేకుండా పూర్తి టాప్ తో ఉండడంతో ఈ నగరానికి ఇది అనువైనబస్సు కాదని రవాణా అధికారులు అంటున్నారు. నగరంలో ఈ డబుల్ డెక్కర్ బస్సు నడపాలంటే రవాణా శాఖ అధికారుల పర్మిషన్ తప్పనిసరి ఉండాలి. లేదంటే దీన్ని సీజ్ చేసే అవకాశాలు ఉన్నాయి. నూతనంగా కమిషనర్ బాధ్యతలు చేపట్టిన నారప్ప రెడ్డి మౌర్య డబుల్ డెక్కర్ బస్సు గురించి ఆరా తీశారు. కార్పొరేషన్ జనరల్ ఫండ్‌తో కొనుగోలు చేసిన ఈ బస్సు ఎందుకు ఉపయోగం లేకుండా డంపింగ్ యార్డ్ లో ఉంచడంపై ఆమె అధికారుల తీరు పట్ల అసంతప్తి వ్యక్తం చేశారు. ఈ బస్సును ఏం చేద్దామని అధికారులతో చర్చించారు. అధికారుల నుంచి సరైన సమాధానం రాకపోవడంతో డబుల్ డెక్కర్ బస్సు కొనుగోలు చేసిన కంపెనీకే అమ్మేద్దామా? లేదా విశాఖ నగరం లో పెద్ద పెద్ద రోడ్లు ఉండడంతో విశాఖ కార్పొరేషన్ లేదా ,విశాఖ టూరిజం అధికారులను సంప్రదించాలని అధికారులు భావిస్తున్నారు. ఏమైతేనేం డబుల్ డెక్కర్ బస్సును అమ్మకానికి పెట్టారు. బస్సును కొనుగోలు చేసిన కంపెనీకే అమ్మడానికి ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా కార్పొరేషన్కు డబుల్ డెక్కర్ బస్సు భారంగానే మారింది. అసలే నిధులు లేక కార్పొరేషన్ ఖజానా ఖాళీగా ఉంది. నగరంలో చేసిన అభివద్ధి పనులకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేక సతమవుతున్నారు. ఇలాంటి సమయంలో డబుల్ డెక్కర్ బస్సులు డంపింగ్ యార్డ్ లో ఉంచకుండా అమ్మడమే మేలు అని భావిస్తున్నారు

మది నిండుగా.. జెండా పండుగ

గూడూరులో

తుమ్మలగుంటలో

శ్రీకాళహస్తిలో

శ్రీసిటీలో

మంగళంలో

వెరిటాస్ సైనిక్ స్కూల్లో

శ్రీకాళహస్తిలో

శ్రీకాళహస్తి రూరల్లో

పుత్తూరులో

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని పురపాలక కార్యాలయం వద్ద గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్మన్ ఆనంగి హరి జెండా ఆవిష్కరించారు. గౌరవ వందనం చేశారు. సమర్పించారు. కమిషనర్ కెఎల్ఎన్‌రెడ్డి, వైస్ చైర్మన్ డి.జయ ప్రకాష్, కౌన్సిలర్లు భానుమతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని స్థానిక మున్సిపల్ పరిధిలోని 27వార్డు రాచపాళెంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం కుమార్ వేలు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. గత పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానం చేశారు.

రామచంద్రపురం(చంద్రగిరి): 78వ పంద్రాగస్టు వేడుకల సందర్భంగా గురువారం వాడ వాడలా మువ్వన్నెల జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. చంద్రగిరి తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు శ్రద్ధాంజలి ఘటించారు. ఎంబీయూలో వీసీ ఆచార్య నాగరాజు రామారావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలను ప్రారంభించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏ.మోహన్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. శ్రీ చైతన్య చిల్డ్రన్స్ అకాడమీలో టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు లంకెల లలిత జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు. రామచంద్రాపురంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పంద్రాగస్టు వేడుకలు జరిగాయి. కార్యక్రమాల్లో తహశీల్దార్ వెంకటరమణ, ఎస్ఐ చిరంజీవి, జయవేలు, మార్కండేయ నాయుడు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. హీరా మదర్సాలో ప్రిన్సిపాల్ షేక్ ముబారక్ జాన్ జండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు. తిరుపతి రూరల్ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తనపల్లి రోడ్డులోని రఘునాథ రిసార్ట్స్‌లో ఉన్న టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని జాతీయ జెండాను ఎగరవేసి, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి అందరికీ స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మధు నాయుడు, ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్ నాయుడు, కత్తి సుధాకర్, పైడిపల్లి భాను, శ్రీనివాసులు పాల్గొన్నారు. తుమ్మలగుంటలో దేశ భక్తిని పెంపొందించడమే లక్ష్యంగా 133అడుగుల ఎత్తు కలిగిన జాతీయ జెండాను చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు.

వెరిటాస్ సైనిక స్కూల్లో..

వెరిటాస్ సైనిక పాఠశాలలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు భిన్నత్వంలో ఏకత్వాన్ని తలపింప చేసేలా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల డీన్ ఎయిర్ కమోడోర్ సిజిహెచ్ ఖాన్ జాతీయ జెండా ఎగుర వేసి వందన సమర్పణ చేశారు. పాఠశాల డైరెక్టర్ శ్రీకర్ రెడ్డి హెచ్ఎం డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వెరిటాస్ సైనిక స్కూలు బ్యాండ్ విద్యార్థులు వాయిద్య పరికరాల ద్వారా వాయించిన జాతీయ గీతం అందరినీ ఆకట్టుకుంది.

కోట: ప్రతి విద్యార్థి కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్న స్థాయికి చేరుకోవాలన్నదే నవనీత యాజమాన్యం యొక్క లక్ష్యమని ఎన్ఈసీ డైరెక్టర్ చింతా గోవింద్ విశ్వేష్ అన్నారు. గురువారం చిల్లకూరు మండలంలోని తూర్పు కనుపూరులోని నవనీత పబ్లిక్ స్కూల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృష్ణపట్నం ఇన్ఫ్రాటెక్ సీఈఓ సుబ్బారావు, హర్షవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్యామ్ బాబు, అడ్మిన్ మేనేజర్ సుమంత్ రెడ్డి, చింతా స్వర్ణ ప్రియ, చింతా నవనీతలు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: మండల కేంద్రంలోని ఎంజెపి గురుకులంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పణ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతయ్య, కృష్ణమూర్తి, ప్రమీల, ఉదయ్ కుమార్, ప్రసాద్, రత్నయ్య, కిషోర్ నాయుడు, వెంకటయ్య, రాజా నాయుడు పాల్గొన్నారు.

చిన్నగొట్టిగల్లు: 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ జనార్దన్ రాజు, ఎంపీపీ యుగంధర్ రెడ్డి, ఎంపీడిఓ సోమశేఖర్ రెడ్డి, ఎంఈఓ సత్యనారాయణ, హార్టికల్చర్ శివకుమారి, అగ్రికల్చర్ ధనలక్ష్మి, గీతాంజలి స్కూల్ గిరికుమార్ రెడ్డి, సాయిరాం స్కూల్ జనార్దన్ రెడ్డి, నారాయణ స్కూల్ మోహన్, ఫారెస్ట్ రేంజ్ అధికారి దత్తాత్రేయ వారివారి కార్యాలయాల్లో సిబ్బందితో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. నాటి స్వాతంత్ర్య సమరయోధులు త్యాగాలను గుర్తు చేశారు.

గూడూరు టౌన్: స్వాతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు వెళ్లాలని దేశ ప్రజలందరూ పండుగ చేసుకుంటున్నారని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగురవేశారు. గౌరవ వందనం స్వీకరించారు. ఆర్డీఓ కిరణ్ కుమార్, డీఎస్పీ రమణ కుమార్, కమిషనర్ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ చంద్రశేఖర్, నాయకులు నానాజీ, కిరణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరాజు, చెంచురామయ్య, సర్వోత్తమ్ రెడ్డి, శ్రావణి, భారతి పలువురు పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: యర్రావారిపాళ్యం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ బిటి శ్రీదేవి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు ఆలపించారు.

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సుబ్రమణ్యం, ఎంపీడీవో సాయి లహరి వారి వారి కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.

తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని ఉపాధి హామీ పథకం ద్వారా బండారుపల్లి, కోబాక, కుక్కలగుంట పంచాయతీలలో చేపట్టిన అమృత్ సరోవర్ల వద్ద ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. రావిళ్ళవారి కండ్రిగలో ప్రాథమిక పాఠశాలలో జనసేన నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో త్రివర్ణ పతాక ఆవిష్కరణ చేశారు. స్కూల్ చైర్మన్ చలపతి, నాయకులు రమేష్, హేమంత్, చంద్రమౌళి, చందు, హరి, మనీ, గణేష్, పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా వాడవాడల మువ్వెన్నెల జెండా రేపరెపలాడింది. తిరుమల నగర్ పంచాయతీలో టిడిపి అధ్యక్షులు గోవిందరాజులు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షేకినా చర్చ్ సీనియర్ పాస్టర్ అరుల్ అరసు జాతీయ జెండాను ఎగురవేశారు. కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జయచంద్ర జాతీయ జెండాను ఎగురువేశారు. తిరుపతి టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో ఎస్పీ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేసి, స్వాతంత్ర్య పోరాటాలకు కారుకులైన వారి త్యాగాలను వివరించారు. బైరాగిపట్టెడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి జెండాను ఎగురవేశారు. తిరుపతి ప్రెస్‌క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అంబేద్కర్ గ్లోబల్ న్యాయ కళాశాల చైర్మన్ తిప్పారెడ్డి జాతీయ జెండాను ఎగురవేసి, స్వాతంత్రం రావడానికి ఎంతో మంది మహనీయులు ప్రాణ త్యాగం చేశారని విద్యార్థులకు తెలిపారు.

శ్రీకాళహస్తి: స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న సమరయోధులు ధన్యజీవులని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అన్నారు. ఆర్డీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, గిరిజన గురుకులం, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలల్లో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జెండా వందనం చేశారు. పీవీఆర్ గ్రూపు డైరెక్టర్స్ ప్రతాప్ రావు వి.పవార్, ముకుంద రావ్ జె.పవార్ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు జరిగాయి. స్కిమ్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కరస్పాండెంట్ మిద్దెల హరి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఎంజీఎం పాఠశాలలో డైరెక్టరు గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ కోటా వినుత జెండా ఆవిష్కరణ చేశారు. శ్రీకాళహస్తి ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పత్తిపాటి మురళి నాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. శ్రీకాళహస్తి డివిజన్ డ్రగ్ ఇన్స్పెక్టర్ ప్రశాంతి, మెడికల్ షాప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు జరిగాయి. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సిపిఎం నేతలు ఘనంగా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గంధం మణి, పెనగడం గురవయ్య, వెంకటేష్, రాజా తదితరులు పాల్గొన్నారు. స్థానిక కాసాగార్డెన్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్లో ప్రిన్సిపాల్ ప్రభావతి ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు నిర్వహించారు.

శ్రీకాళహస్తి రూరల్: మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ఎంపీపీ పారి సంపూర్ణమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా వందనం చేశారు. ఆమె మాట్లాడుతూ తెల్ల దొరల రాక్షస పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు సైతం చేశారని ఆమె గుర్తు చేశారు. కార్యక్రమంలో జెడ్పిటిసి వెంకటసుబ్బారెడ్డి, ఎంపీడీవో పఠాన్ రఫీ ఖాన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగలాపురంలో

బాలాయపల్లి: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో ఎంపీపీ భాస్కర్‌రెడ్డి జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. పిగిలాం ఉప సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గత పది పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు ప్రకాష్, అనూష, కీర్తన నగదు బహుమతిని ప్రదానం చేశారు.

వాకాడు: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ రామయ్య, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమాల్లో జెడ్పిటిసి రౌతు రామకృష్ణ, ఎంఈవో నయీమ్ అలీ, ఎస్ఈబీ ఇన్స్పెక్టర్ దేవర శ్రీనివాసులు పాల్గొన్నారు.

సత్యవేడు: శ్రీసిటీలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. బిజినెస్ సెంటర్ ప్రాంగణం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీసిటీ సెజ్ అసిస్టెంట్ డెవలప్మెంట్ కమిషనర్ సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి, ఇతర విశిష్ట అతిథులకు శ్రీసిటీ సెక్యూరిటీ, విజిలెన్స్ హెడ్ వై.రమేష్ సాదర స్వాగతం పలికారు. తమ విధుల్లో విశేష సేవలకు గుర్తింపుగా శ్రీసిటీలోని సెక్యూరిటీ, హౌస్ కీపింగ్, ల్యాండ్‌స్కేపింగ్ విభాగాల సిబ్బంది, స్థానిక పోలీసులు 38 మందికి 'ఉత్తమ పనితీరు' అవార్డులు అందించారు. యువతీ యువకులు, మహిళల కర్రసాము, భరతనాట్యం, కోలాట నృత్యాల ప్రదర్శన, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇంకా అన్ని పరిశ్రమలు, శ్రీసిటీ సెజ్ డెవలప్మెంట్ కమిషనర్ కార్యాలయం, హెచ్‌ఆర్డీ అకాడమీ, ట్రిపుల్ ఐటీ, క్రియా యూనివర్సిటీ, చిన్మయ విద్యాలయ, శ్రీసిటీ పరిసర అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

ఎంజీయంలో

చంద్రగిరిలో

దొరవారిసత్రంలో

పిచ్చాటూరు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఎంఈఓ హేమమాలిని, డిటి వెంకటేష్, ఆర్ఐ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాగలాపురంలోని పచ్చని పంట పొలాల వద్ద త్రివర్ణ పతాకం ఎగరవేసి ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మురుగేషన్, వ్యవసాయ కూలీల సంఘం కార్యదర్శి దినమని, వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు.

సేవలు భళా.!

ప్రజాశక్తి-యంత్రాంగం: విధుల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు గుర్తింపు లభించింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం తిరుపతిలోని పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలను మంత్రి ఆనం రాం నారాయణ రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడు చేతుల మీదుగా అందించారు.

ఎస్ఐ వెంకట నరసింహ, బుచ్చినాయుడు కండ్రిగ

ఎంవీఐ బి.దామోదర్ నాయుడు, శ్రీకాళహస్తి

కమిషనర్ ముప్పాళ్ల రమేష్ బాబు, శ్రీకాళహస్తి

ఎంపీడీవో రాధారాణి, పిచ్చాటూరు

ఎస్ఐ వెంకటేశ్వర్లు, పిచ్చాటూరు

కమిషనర్ కేఎల్ఎం రెడ్డి, పుత్తూరు


ఏపీఎం గంగరాజు, యర్రావారిపాళ్యం

స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ దస్తగిరి, భాకరాపేట

విద్యా సామాగ్రి పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రాపురం: మండలంలోని సొరకాయలపాల్యం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రోమోర్ సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు బ్యాగులు, నోట్ పుస్తకాలు, పెన్నులు, జామెంట్రీ బాక్సు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం జయసుధ, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ జోనల్ మేనేజర్ రమణారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ మురళి, మధు, పంచాయతీ కార్యదర్శి సుకుమార్, పూజారి సుబ్రహ్మణ్యం యాదవ్, చంద్రబాబు యాదవ్, చంగయ్య యాదవ్ పాల్గొన్నారు.

బలిజ సంఘ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని స్థానిక మున్సిపాలిటీ పరిధిలో గోవిందమ్మ గుంట సమీపంలో గల స్థలంలో నూతన బలిజ సంఘం అధ్యక్షులు శివయ్య ఆధ్వర్యంలో భవన నిర్మాణం చేపట్టారు. గురువారం ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బలిజ సంఘం అందరూ ఐక్యమత్యంతో ఉంటేనే అభివృద్ధి పనులు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు రాజేంద్ర, కార్యదర్శి కృష్ణయ్య, ట్రెజరర్ హేమాద్రి, యూనియన్ నాయకులు విక్కీ రాయల్, సుధా, కేశవులు, గోపాల్, ఢిల్లీ, మహేంద్ర బాబు, సభ్యులు పాల్గొన్నారు.

భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

వైభవంగా ద్రౌపది దేవి సైంధవ రథోత్సవం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరులో జరుగుతున్న శ్రీ ద్రౌపతి దేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉభయదారులు సుభాష్, బిల్డింగ్ కాంట్రాక్టర్ వరదయ్యలో ఆధ్వర్యంలో సాయంత్రం రథోత్సవం, ఉభయదారులు పార్వతమ్మ, ఉమా మహేశ్వరి చంద్రిక, శశికళ, ఇందుమతిల ఆధ్వర్యంలో తవణం పల్లకి ఉత్సవంను ఆలయం నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని విశేష రీతిలో అలంకరించి పుర వీధుల్లో ఊరిగించ్చారు. ఉభయదారులు ఆనంగి జయమ్మ, కృష్ణయ్య, ఆనంగి రవి బాబు, ఆనంగి పల్లవి, ఆనంగి ధను శ్రీ పుర వీధుల్లో కాట్పాడి మణి ఆధ్వర్యంలో కరగాట్టం, ఉభయదారులు చిన్నప్ప మేస్త్రి కుమారుడు, మాజీ కౌన్సిలర్, మాజీ ద్రౌపతి దేవి ఆలయం చైర్మన్ బి.సి.రాజా, మాజీ మున్సిపల్ చైర్మన్ యుగంధర్, బిల్డింగ్ కాంట్రాక్టర్ బిఆర్ మురళి కుటుంబ సభ్యులు, హంస వాహనం, ఉభయదారులు పైడిపల్లి నాదముని రెడ్డి సహాయ, సహకారంతో సింహ వాహనంలో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మ వారికి కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు చెల్లించ్చారు.

బండెనక ఇసుక బండి ఆపేదెవరండీ.!

- యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
- ముడుపుల మత్తులో మూగబోతున్న అధికారులు

కైవల్య నది వద్ద ఇసుక తవ్వకాలు

ప్రజాశక్తి-బాలాయపల్లి: మండలంలోని నిండలి సమీపం వద్ద ఉన్న కైవల్య నది పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణాకు అధికారులు అండగా ఉంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి రోజు యథేచ్ఛగా ఇసుక తరలిపోతున్నా పట్టించుకొనే నాదుడే లేకపపోయారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కైవల్య నది నిండలి-వాక్యం వేళ్ళే మార్గం మధ్యలో ఉన్న చప్టపై నుంచి అక్రమ ఇసుక రవాణాదారులు కైవల్య నదిలో దారులు ఏర్పాటు చేసుకున్నారు. సాయంత్రం 5గంటలకు కాగనే ఇసుక ట్రాక్టర్లు కైవల్య నదిలో వాలుతున్నాయి. ఇక ఉదయం 5గంటల నుంచి ఇసుక ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక తోలుతున్నా అడిగేవారు లేరని స్థానికులు వాపోతున్నారు. కొందరు బహిరంగంగా పగలే ఇసుక అక్రమ రవాణా జోరుగా తరలిస్తున్నారు.

ముడుపుల మత్తులో అధికారులు..

అక్రమార్కులకు వంతపాడి వారి వద్ద నుంచి అధిక మొత్తంలో ముడుపులు తెచ్చుకొని శాఖల వారీగా వాటాలు పంచుకుంటున్నట్లు సమాచారం. ప్రభుత్వ ఆదాయంకు సహకారించాల్సిన ఆధికారులు అక్రమ సొమ్ముకు అలవాటుపడి నిండలి కైవల్య నది నుంచి విచ్చలవీడిగా ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్నారనే వాదనలు బలంగా ఉన్నాయి. ఏకంగా బాలాయపల్లి పోలీసు స్టేషన్, తహశీల్దార్ కార్యాలయాల ఎదురుగా రవాణా అవుతున్నా అధికారులు అడిగే దిక్కులేదని ప్రజలు చెబుతున్నారు.

ఘనంగా టీడీపీ నేత పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరి మండలం మాజీ ఎంపీటీసీ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా పుట్టినరోజు వేడుకలు గురువారం ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొని కేక్ కట్ చేసి ఆయనకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంకితభావంతో పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా పనిచేసే వ్యక్తి గౌస్ బాషా అన్నారు. కార్యక్రమంలో ఆర్.మునిరత్నం రాయలు, సుబ్రహ్మణ్యం నాయుడు, కుమార్ రాజా రెడ్డి, ధనుంజయ రెడ్డి, కేజీ పల్లి బాల, వేణుగోపాల్, రమేష్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం

- మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్వర్క్ గౌరవ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్

ప్రజాశక్తి-గూడూరు టౌన్: 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని హా సిమ్ హుస్సేన్ దర్గా వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్వర్క్ గౌరవ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ ప్రతి ఏటా జరుపుకునే కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గూడూరు ముస్లింలు ఘనంగా జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణలు చేయాలనుకోవడం ముస్లింల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మన రాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని మతాలకు సముచిత స్థానాన్ని కల్పిస్తూ ప్రాథమిక హక్కులకు రాజ్యాంగంలో పరిరక్షణ కల్పించారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ బిల్లు తీసుకొని రావడం సమంజసం కాదని ఇస్లాం ధర్మం ప్రకారం ముస్లిం దాతలు తమ ఆస్తులను పేద ముస్లింల అభివృద్ధి కోసం మసీదులు, స్మశాన వాటికల అభివృద్ధి కోసం వక్ఫ్ బోర్డుకు ధారదత్తం చేశారని చెప్పారు. అలాంటి ఆస్తులను ఇతర మతస్తులను మెంబర్లుగా చేర్చి ముస్లింల మనోభావాలను దెబ్బతీసే చట్ట సవరణలు తీసుకురావడం ముస్లింలే కాక లౌకికవాదులందరూ వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ సవరణ బిల్లు కేంద్ర ప్రభుత్వం విరమింప చేసుకోవాలని కోరారు. అనంతరం కాలే షా మాట్లాడుతూ కేంద్రం తీసుకు వచ్చిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో షానవాజ్, ఇలియాస్ అహ్మద్, కాలేషా, హాఫీజ్ అహ్మద్, షబ్బీర్, గోల్డెన్ గౌస్, అప్సర, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి వితరణ

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని కారణిమిట్ట ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కందేరి కార్తీక్ నాయుడు 100మంది పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కందేరి పద్మమ్మ, హెచ్ఎం ఉమామహేశ్వరి, నాయకులు కుమార్, వెంకటేష్ నాయుడు, రమేష్, గుణశేఖర్, భాస్కరయ్య, విద్యా కమిటీ చైర్మన్ వెన్నలా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దోమ తెరల పంపిణీ

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: ఎర్రావారిపాళ్యం మండలంలోని నెరబైలు పంచాయతీ వైఎస్సార్ కాలనీకి చెందిన 40 కుటుంబాలకు దాతలు దోమ తెరలను పంపిణీ చేశారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పేద కుటుంబాలకు దోమతెరలు, స్వీట్లు పంపిణీ చేసినట్లు దాత వెంకటసిద్ధులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు హరినాథరెడ్డి, రమణ, రామచంద్ర, సిద్దారెడ్డి, చంద్రయ్య, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.